క్లుప్తంగా

నిధులు సద్వినియోగం చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ గోపి

జలుమూరు: ఆస్పత్రి అభివృద్ధికి వచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని ఎంపీపీ వాన గోపి అన్నారు. గురువారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ప్రధానంగా పాటించాలన్నారు. మనతోపాటు చుట్టూ వాతావరణ ఆహ్లాదకరంగా ఉంటే ఆస్పత్రికి వచ్చే రోగులు కూడా సంతృప్తి చెందుతారన్నారు. నాడు–నేడు పనుల పురోగతిపై వైద్యులతో మాట్లాడారు. ఆస్పత్రికి అవసరమైన ఫర్నిచర్, తదితర వస్తువుల కొనుగోలుకు సద్వినియోగం చేయాలన్నారు. మెడికల్ అధికారి శ్రీకాంత్, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారుడు పి.విఠల్ రావు, పర్యవేక్షకులు చిన్నరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

130 మందికి వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జెమ్స్ వైద్యులు

మెళియాపుట్టి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన 130 మందికి వైద్య పరీక్షలు చేశారు. పీహెచ్‌సీ వైద్యులు అలేఖ్య మాట్లాడుతూ..కొంతమందికి ఈసీజీ తీశామని, అసరమైన అన్నీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. గైనకాలజిస్ట్ స్వరూప, జనరల్ సర్జన్ బాలాజీ, కార్డియాలజిస్ట్ విజయ్ కుమార్, జెమ్స్ పీఆర్వోలు చిన్నారావు, తిరుపతి రావు, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత భవనాలతో సుపరిపాలన


సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: శాశ్వత భవన నిర్మాణాలతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పట్టుపురంలో నూతన సచివాలయ భవనాన్ని గురువారం ప్రారంభించారు. దేశంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే సేవలందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. సచివాలయాల ద్వారా 15 శాఖలకు సంబంధించిన సిబ్బందిని నియమించారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు ఎండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉదయ్ కుమార్, స్థానిక సర్పంచ్ లక్ష్మి, తహసీల్దార్ సరోజిని, ఎంపీడీఓ చంద్రకుమారి, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం


చెక్ అందజేస్తున్న దాతలు

గార: శ్రీకూర్మనాథాలయంలో నిత్యం జరిగే అన్నదానానికి నరసన్నపేట మండలం కోమర్తి గ్రామానికి చెందిన కొల్లి వరప్రసాద్, రమణమ్మ దంపతులు గురువారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు ఈవో జి.గురునాథంకు చెక్ అందించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు శ్రీభాష్యం పద్మనాభాచార్యులు, నర్సుబాబు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన


మాట్లాడుతున్న ఆర్వో జయదేవి

నరసన్నపేట: అర్హులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని నరసన్నపేట ఆర్వో జయదేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలతోపాటు పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు ఓటు హక్కుపై గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు తమ ఓటు ఉందో, లేదో చెక్ చేసుకోవాలన్నారు. తహసీల్దార్ ఎ.సింహాచలం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లత పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం


పొందూరు: నందివాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పొందూరు: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించామని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని నందివాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వపరంగా ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. పార్టీలకు అతీతంగా పథకాల అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు గాడు నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, స్థానిక సర్పంచ్ మజ్జి శైలజ, పార్టీ నాయకులు కిల్లి నాగేశ్వరరావు, మజ్జి సన్యాసినాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

గడపగడపలో సంతోషం..

కొత్తూరు: పేదరికమే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రం కొత్తూరులో సర్పంచ్ పడాల కృష్ణవేణి ఆధ్వర్యంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధిపత్రాలను అందజేశారు. ప్రజలు తెలిపిన పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ పేదలు ఆర్థిక స్వావలంబన కోసం సీఎం జగన్ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పాలనలో దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు నాయకుడు పడాల లక్ష్మణరావు, చింతాడ సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు గండివలస రత్నకుమారి గండివలస ఆనందరావు, బూర్లె శ్రీనివాసరావు, కుంచాల నూకరాజు, కుంచాల రత్నాలు, మొజ్జాడ చక్రపాణి, లోతుగెడ్డ తిరుపతిరావు, వనుము లక్ష్మీనారాయణ, యర్లంకి ధర్మారావు పాల్గొన్నారు.


కొత్తూరు: సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

తప్పులు సరిచేసుకోవాలి

- సబ్ కలెక్టర్ నరూల్ కమల్

కొత్తూరు: జగనన్న భూ హక్కు, భూ రక్ష కార్యక్రమంలో భాగంగా భూముల రీ సర్వేలో విస్తీర్ణం, సర్వే నంబర్లు, భూ యజమాని పేర్లుతోపాటు పలు రకాల తప్పులు నమోదైతే తక్షణమే తహసీల్దార్, వీఆర్వోలకు భూమి యజమానులు దరఖాస్తు చేసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్ నరూల్ కమల్ సూచించారు. కొత్తూరు మండలం దిమిలి గ్రామంలో భూముల రీ సర్వేపై గ్రామ సభ గురువారం నిర్వహించారు. రీ సర్వేలో నమోదు చేసిన పేర్లు, విస్తీరణం వంటి అంశాలను వీఆర్వో చదివి వినిపించారు. రీ సర్వేలో తప్పులు ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సబ్ కలెక్టర్ అన్నారు. తప్పులు నమోదైతే సకాలంలో సరిచేయాలని తహసీల్దార్ చక్రవర్తికి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, దిమిలి అంగన్‌వాడీ కేంద్రం–1ను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సీడీపీఓ విమల కుమారి ఆదేశించారు. ఆర్ఐ గిరీష్ కుమార్, సర్పంచ్ శ్రీరామకృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.


దిమిలిలో రైతులతో మాట్లాడుతున్న టెక్కలి సబ్ కలెక్టర్

సంప్రదాయ వంటకాల ప్రదర్శన


సంప్రదాయ వంటకాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

హిరమండలం: స్థానిక వెలుగుశాఖ ఆధ్వర్యంలో అటవీ ఆహార సేకరణ–సంప్రదాయ వంటకాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందుకు పెద్దగూడ పంచాయతీ జన్నోడుగూడ వేదిక అయింది. మొత్తం 85 రకాల అటవీ ఆహార, ఔషధ మొక్కలను సేకరించి ప్రదర్శించారు. వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ సంజీవరావు మాట్లాడుతూ మనిషి ఆహార అలవాట్లలో తేడాతోనే అనారోగ్యం దరి చేరుతుందన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. వెలుగు అసోసియేషన్ సిబ్బంది బి.వెన్నల, మిన్నారావు, స్థానిక సర్పంచ్ నందిని, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు


పాతపట్నం: కాగువాడలోని రాధాకృష్ణ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా గురువారం పలు ఆలయాలు భక్తిశ్రద్ధలతో కిక్కిరిశాయి. వేకువజాము నుంచే ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకనామ సంకీర్తనలు ఏర్పాటు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్


ఆమదాలవలస: సత్యనారాయణ స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, వాణి దంపతులు


జలుమూరు: శ్రీముఖలింగంలో క్యూలో ఉన్న భక్తులు


ఆమదాలవలస రూరల్: అక్కులపేట సత్యసాయి మందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


కొత్తూరు: సీతారామ మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు


సరుబుజ్జిలి: రొట్టవలస వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి పూజల్లో పాల్గొన్న భక్తులు


సారవకోట: వడ్డినవలస త్రినాథస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు


ఎల్.ఎన్.పేట: తురకపేట సెంటర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా సత్యసాయి జయంతి


పాతపట్నం: సత్యసాయి బాబా మందిరం వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


సారవకోట: పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ నాయకులు


జలుమూరు: కొమనాపల్లిలో దుస్తులు పంపిణీ చేస్తున్న వెంకటరమణ, సాయి భక్తులు

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న సత్యసాయి బాబా మందిరం వద్ద బాబా జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. పేదలకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి దుప్పట్లు పంపిణీ చేశారు. బాబా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆల్‌ఆంధ్రా రోడ్డు సమీపంలో షిర్డీగిరిపై ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో 22వ వార్షికోత్సవం ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

పోలాకి: సత్యసాయిబాబా జయంతి వేడుకలు మండలంలోని పిన్నింటిపేట, పోలాకి సత్యసాయిసేవాసమితిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోలాకిలో వందరకాల పిండి వంటలతో స్వామికి నైవేద్యం పెట్టారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జలుమూరు: సత్యసాయి జయంతి వేడుకలు మండలంలోని అల్లాడ, కొమనాపల్లి, చల్లవానిపేట, లింగాలవలస తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కొమనాపల్లిలో పైడి శెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు.

బూర్జ: మండలంలోని మదనాపురం, కొత్తలక్కుపురంలో తదితర గ్రామాల్లో సత్యసాయి జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నరసన్నపేట: నరసన్నపేట, కిల్లాం, ముద్దాడపేట తదితర గ్రామాల్లో సత్యసాయి జన్మదిన వేడులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వ్రతాలు, అన్నదానాలు చేపట్టారు.

సారవకోట: మండలంలోని సారవకోట, అవలింగి, బురుజువాడ, అక్కివలస, చిన్నగుజ్జువాడ, పెద్దగుజ్జువాడ, వాండ్రాయి తదితర గ్రామాల్లోని సత్యసాయి మందిరాల్లో బాబా జయంతి వేడుకలు నిర్వహించారు. సారవకోట బాబా మందిరంలో పేదలకు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ శంకర బాబు, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్ పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట, శ్యామలాపురం, తదితర గ్రామాల్లో సత్యాసాయి జయంతి వేడుకలు నిర్వహించారు. భక్తుల కోసం అన్నసంతర్పణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

కొత్తూరు: మండలంలోని కొత్తూరు, పారాపురం, మెట్టూరుతోపాటు పలు గ్రామాల్లోని సత్యసాయి మందిరాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నారాయణ సేవలు నిర్వహించారు.


మెళియాపుట్టి: జాడుపల్లిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం పలు సచివాలయాల పరిధిలో నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ సచివాలయం పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలిపే డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


బూర్జ: డొంకలపర్తలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు


ఎల్.ఎన్.పేట: యంబరాంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


పాతపట్నం: తెంబూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


సరుబుజ్జిలి: కొత్తకోటలో అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


పోలాకి: ఈదులవలసలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు


ఆమదాలవలస రూరల్: కలివరంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు


సారవకోట: కిడిమిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


నరసన్నపేట: కోమర్తిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


ఆమదాలవలస: మెట్టక్కివలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కొత్తూరు: మెట్టూరు బిట్–1లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కుల గణన సర్వేపై శిక్షణ

పాతపట్నం: జిల్లాలో కులగణనపై సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు కలిసి ఈ నెల 27 నుంచి ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని జిల్లా నోడల్ అధికారి పడాల వాసుదేవరావు అన్నారు. పాతపట్నం గ్రామ సచివాలయం–1లో గ్రామ వలంటీర్లకు కులగణన ఎలా చేయాలనే దానిపై గురువారం సమావేశం నిర్వహించారు. కులగణన సర్వే వేగవంతం చేసేలా మండల అధికారులు చర్యలు తీసుకుని, ఇప్పటి నుంచే ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓ కూర్మారావు పాల్గొన్నారు.

కుల గణన సర్వే విజయవంతం చేయాలి

నరసన్నపేట: ఈ నెల 27 నుంచి మండలంలో కుల గణన సర్వే ప్రారంభం కానుందని, దీంట్లో గ్రామ వలంటీర్లు పాత్ర కీలకమని ఎంపీడీఓ మదుసూదనరావు అన్నారు. మండలంలోని తామరాపల్లిలో గ్రామ వలంటీర్లుకు గురువారం శిక్షణ ఇచ్చారు.

నరసన్నపేట పంచాయతీ కార్యాలయంలో గ్రామ వలంటీర్లకు ఈఓపీఆర్డీ రామకృష్ణారావు సూచనలు చేశారు.